# 60- ప్రవక్త ﷺ కై దరూద్ పంపు ఘనత

﴿ إِنَّ اللهَ وَ مَلائِكَتَهُ يُصَلُّونَ عَلَى النَّبِيِّ، يَأَيُّهَا الَّذِينَ آمَنُوا صَلُّوا عَلَيْهِ وَسَلِّمُوا تَسْلِيماً ﴾

**అల్లాహ్ మరియు ఆయన దూతలు దైవ ప్రవక్తకై దరూద్ ను పంపుతారు. విశ్వాసులారా మీరు కూడా ఆయనకై దరూద్, సలాములు పంపండి. (33: అహ్ జాబ్: 56)**.

عن عبد الله بن عمرو ﵁ أنه سمع رسول الله ﷺ يقول: **((من صلى علي صلاة واحدة صلى الله عليه بها عشرا))**

**"ఏ వ్యక్తి అయితే నాపై ఒకసారి దరూద్ పంపుతాడో, అతనిపై పది సార్లు అల్లాహ్ కారుణ్యాన్ని కుర్పిస్తాడు"** అని ప్రవక్త ﷺ చెప్పగా అబ్దుల్లాహ్ బిన్ అమర్ ﷺ విని, ఉల్లేఖించారు.

عن أوس بن أوس ﵁ قال: قال رسول الله ﷺ: **((إن من أفضل أيامكم يوم الجمعة فأكثروا عليّ من الصلاة فيه، فإن صلاتكم معروضة عليّ، قالوا: يا رسول الله ﷺ كيف تُعرَض صلاتنا عليك وقد أرِمت؟ قال: إن الله حرّم على الأرض أجساد الأنبياء))**

ప్రవక్త ﷺ ఇలా ఉపదేశించారని, ఔస్ బిన్ ఔస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"మీకున్న రోజుల్లో అన్నిటికన్న మహోత్తరమైన రోజు శుక్రవారం. ఆ రోజు మీరు నాపై దరూద్ అధికంగా పంపండి. మీ దరూద్ నా వరకు చేరుతుంది"**. అనుచరులడిగారుః ప్రవక్తా! మీ వరకు దరూద్ ఎలా చేరుతుంది. మీరు చనిపోయి మట్టిలో కలిసిపోతారు కదా? దానికి సమాధానంగా ప్రవక్త ﷺ **"అల్లాహ్ భూమిపై ప్రవక్తల దేహాలను నిషిద్ధ పరిచాడు"** అని చెప్పారు. (అబూ దావూద్, ఇబ్ను మాజ).

عن أبى هريرة ﵁ قال: قال رسول الله ﷺ: **((لا تجعلوا قبري عيدا، وصلوا علي فإن صلاتكم تبلغني حيث كنتم))**

ప్రవక్త ﷺ ఆదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"నా సమాధిని మీరు** 'ఈద్గాహ్' చేయకండి. నాపై దరూద్ పంపండి. మీరు ఏ ప్రాంతములో ఉన్నా మీ దరూద్ నా వరకు చేర్పించబడుతుంది".

وعن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله ﷺ: **((ما من أحد يسلم علي إلا رد الله علي روحي حتى أرد عليه السلام))** أخرجه أبوداود

ప్రవక్త ﷺ ఆదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**నాకు సలాం పంపినప్పుడల్లా, అల్లాహ్ నా ఆత్మను నా దేహములో పంపుతాడు. నేను సలాం పంపిన వ్యక్తికి జవాబిస్తాను**". (అబూ దావూద్).

عن أبي هريرة رضي الله عنه قال: قال رسول الله ﷺ: **((رغم أنف رجل ذكرت عنده فلم يصل علي))** أخرجه الترمذي

ప్రవక్త ﷺ ఆదేశించారని, అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ఏ వ్యక్తి యెదుట నేను ప్రస్తావించబడుతానో, అతడు నాపై దరూద్ పంపనిచో అతని ముక్కు మట్టిలో కలువుగాకా**". (తిర్మిజి).

## విశేషాలుః

1- ప్రవక్త ﷺ పై దరూద్ పంపడం అభిలషణీయం.

2- ప్రత్యేకంగా జుమా రోజున ఎక్కువగా పంపాలి.

3- ప్రవక్త ﷺ పై దరూద్ పంపేవారికి చాల పుణ్యం గలదు.